విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
సోమవారం 28, ఏప్రిల్ 2025

సమష్టి కృషి ఫలితమే పదిలో అగ్రస్థానం

కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం: విద్యార్థులు, ఉపాధ్యాయుల సమష్టి కృషి ఫలితమే 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 93.90 శాతంతో రాష్ట్రంలోనే జిల్లాను అగ్రస్థానంలో నిలిపిందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాను వరుసగా మూడవసారి తొలిస్థానంలో నిలిపినందుకు విద్యార్థులను, తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు. పక్కా ప్రణాళికతో మంచి విద్యా బోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించడంలో జిల్లాలో ఉపాధ్యాయులు బాగా పనిచేశారని ప్రశంసించారు. మై స్కూల్ - మై ప్రైడ్ ద్వారా మండల ప్రత్యేక అధికారులు తీసుకున్న చొరవ, ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలిగారని గుర్తుచేశారు. వినయం, కష్టపడే మనస్తత్వం, ఆలోచన ఇక్కడి విద్యార్థుల సొంతమని కితాబిచ్చారు. నిబద్ధతతో జిల్లా విద్యార్థులు రాణిస్తున్నారని, అలాగే ఉద్యోగాల్లో కూడా జిల్లావాసులు రాణిస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు.

చినభోగిలలో రైల్వే అండర్ బ్రిడ్జి పనులు

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో రైల్వే మూడవ లైన్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా చినభోగిల గ్రామం వద్ద చినబోగిల నుండి మక్కువ వైపు వెళ్లే వాహనాలకు సంబంధించి రైల్వే గేట్ వద్ద గంటల తరబడి వాహనాలు నిలిచి ఇబ్బందులు పడే అంశాన్ని రైల్వే అధికారులు గుర్తించి ప్రత్యామ్నాయంగా చినబాబుల గ్రామం వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. రైల్వే అండర్ బ్రిడ్జి పనులు వేగవంతంగా చేసేందుకు భారీ క్రేన్లు,యంత్ర సామాగ్రి సిద్ధం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా వాహనదారులు ఎదుర్కొంటున్న కష్టాలు తీరనున్నాయి. మరోవైపు చినబోగిలి ప్రధాన కూడలి అండర్ బ్రిడ్జి వలన వ్యాపారాలకు కొంత నష్టం కూడా ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.

జిల్లాలో పోలీసులు విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర - బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లాలో సంఘవిద్రోహ కార్యకలాపాల, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు కట్టడికి జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇటీవల జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాంతంలో తీవ్రవాదులు అమాయకుల మీద జరిపిన కాల్పుల దృష్ట్యా రాష్ట్రమంతటా కూడా భద్రతా బలగాలను అప్రమత్తంగా ఉంచాలని జిల్లా పోలీస్ అధికారులకు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఉత్తర్వుల మేరకు పార్వతీపురం మన్యం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు చోట్ల విస్తృత తనిఖీలు నిర్వహించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వారి పరిధిలో భద్రత ప్రామాణిక దృశ్య విస్తృతంగా తనిఖీలు చేశారు. విధ్వంస నిరోధక తనిఖీలు బస్టాండ్లు, ఆటో స్టాండ్లు, మార్కెట్లు, జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో బిడి టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలువురిని తనిఖీ చేసి సాంకేతిక పరికరాల ద్వారా అనుమానితుల వేలిముద్రలు పరిశీలించారు. అనుమానితులు/ పాత నేరస్తులు/ కొత్త వ్యక్తులు / ప్రదేశాలకు పరిస్థితులకు సంబంధం లేని వ్యక్తులు ఎవరైనా ఉంటే వారు అక్కడ ఎందుకు ఉన్నారు, ఎక్కడ నుండి వచ్చారు, ఎక్కడికి వెళ్తున్నారు, ఏ పని కోసం వెళ్తున్నారు, ఎవర్ని కలవడానికి వెళ్తున్నారు, ప్రస్తుతం ఎక్కడ వుంటున్నారు వంటి పలు కోణాల్లో విచారిస్తూ తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు హెూటళ్ళు, లాడ్జీలు, డార్మెట్రీలు వంటి అతిధ్య గృహాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించి పరిశీలన చేసి అనుమానితుల వేలిముద్రలు సాంకేతిక పరికరాల సహాయంతో పరీక్షించారు. అలాగే ప్రధాన కూడళ్లు, అంతర్ జిల్లా/ అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, ఇతర జిల్లాల నుండి జిల్లాలోకి వచ్చే-వెళ్ళే మార్గాలలో విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానిత వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి వాహన రిజిస్ట్రేషన్ నంబర్, పేరు, ఒక వాహనానికి వేరే వాహనం నెంబర్ తగిలించరా, ఎక్కడనుండి వస్తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు, ఎందుకు వెళ్తున్నారు, ఏం రవాణా చేస్తున్నారు, సరకు వివరాలు సరిగా ఉన్నాయా వంటి పలు అంశాలకు సంబంధించి ఆరా తీశారు. అనుమానిత వాహనాలను పోలీస్ సాఫ్ట్వేర్ పరికరాల ద్వారా వాటి వివరాలు పరిశీలించారు. ప్రజలు కూడా ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా/ కొత్తగా కనిపించినా వెంటనే స్థానిక పోలీస్ వారి దృష్టికి గానీ, 112 నంబర్ ద్వారా పోలీస్ వారికి గానీ సమాచారం అందించాలని సూచించారు.

1100 మట్టి నమూనాల సేకరణ

విశాలాంధ్ర - పాచిపెంట: మండలంలో 2025 ఖరీఫ్ సీజన్లో 1100 మట్టి నమూనా సేకరణ లక్ష్యంగా మట్టి నమూనాలు సేకరిస్తున్నామని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. పాంచాలి గ్రామంలో రైతులు చల్ల వెంకట్రావు, యు.చిన్నారావు క్షేత్రాలలో మట్టి నమూనాల సేకరణలో పాల్గొన్నారు. ప్రతి రైతు మట్టి నమూనాల సేకరణకు ముందుకు రావాలని అన్నారు. మట్టి నమూనాల విశ్లేషణ ఫలితాల ఆధారంగా ఎరువులు వేసు కుంటే డబ్బు ఆదా అవడమే కాకుండా నేలలో పోషక సమతుల్యత ఏర్పడుతుందన్నారు. రైతులందరూ మట్టి నమూనాలను సేకరించి గ్రామ వ్యవసాయ సహాయకులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఏఏ ఈదుబిల్లి శ్రీను, సిఆర్పి తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - బెలగాం : జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరశిస్తూ శనివారం పార్వతీపురం జర్నలిస్ట్ సంఘాలు స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్టీసి కాంప్లెక్స్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం గేట్ వద్ద మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పార్వతీపురం జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కిషోర్ మాట్లాడుతూ ఈ దాడిలో 28 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత దారుణమన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి గుణపాఠం చెప్పాలన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘటనలో ప్రాణాల కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

మిర్తివలసలో మట్టి నమూనాల సేకరణ

విశాలాంధ్ర - బలిజిపేట: మండలంలోని మిర్తివలస గ్రామంలో 1604 మట్టి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ నేలలో లభ్యమయ్యే పోషక పదార్థాల లభ్యతను తెలియ చేస్తుందని, నేలలో సహజంగా ఉన్న పోషక సామర్థ్యం ముందుగానే తెలుసుకోవచ్చన్నారు. ఏ నేలలో ఏ పంటలకు అనుకూలం అనేది తెలుస్తుంది కాబ్బటి తరువాత వేసే పంటకి ఏ పోషకాలు ఇవ్వాలి అనేది రైతుకి అవగహన వస్తుందన్నారు. వేసే పంటను బట్టి మట్టి నమూనా సేకరణ మారుతుందని, స్వల్ప కాలిక పంటలకు అయితే 15-20 సెంటీమీటర్ల లోతులో తియ్యాలని, దీర్ఘకాలిక పంటలకైతే 3-4 అడుగులు లోతు తియ్యాలన్నారు.

నేడు పాలకొండ నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక

విశాలాంధ్ర - పాలకొండ: పాలకొండ నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక సోమ వారం ఉదయం 11 గంటలకు నిర్వహిం చనున్నారు. ఈ చైర్ పర్సన్ ఎన్నిక ఎస్సీ రిజర్వుడుకు కేటాయించడం జరిగింది. గతంలో 19వ వార్డు నుండి వైసీపీ తర ఫున రాధాకుమారి గెలుపొంది చైర్మన్గా నియమింపబడ్డారు. కానీ తన వ్యక్తిగత కారణాల వలన చైర్మన్ పదవికి గత ఏడాది డిసెంబర్ నెలలో రాజీనామా చేశారు. అప్పటి నుండి వైస్ చైర్మన్ 2గా ఉన్న పల్లా ప్రతాపరావును చైర్మన్గా ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్ పదవి ఎస్సీ వర్గానికి చెందడంతో రెండుసార్లు చైర్మన్ పదవి కోసం ఎన్నికల నోటి ఫికేషన్ గతంలో ఇవ్వడం జరిగింది. రెం డుసార్లు కూడా కోరం లేక ఎస్సీ వర్గానికి చెందిన ఒకే ఒక్క మహిళ ఉన్నప్పటికీ వైసీపీ కౌన్సిలర్స్ ఎక్కువ మంది ఉండ డంతో సమావేశానికి హాజరు కాకపో వడంతో చైర్మన్ పదవి ఆకుల మల్లేశ్వరికి వరించలేదు. తాజాగా మళ్లీ ఎన్నికల కమిషన్ ఏప్రిల్ 28న ఎన్నికకు నోటి ఫికేషన్ విడుదల చేసింది. ఈసారైనా ఆకుల మల్లీశ్వరికి చైర్ పర్సన్ పదవి దక్కుతుందో లేదో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మత్స్యకారులకు అండగా కూటమి

టీడీపీ నేత పడాల భూదేవి

విశాలాంధ్ర - సీతంపేట: మత్స్యకా రులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని టీడీపీ నేత పడాల భూదేవి అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ మేరకు వేట నిషేధ సమయంలో రూ.20,000 సాయం విడుదల చేసిందని, 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూర్చిందన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం టీడీపీ ధ్యేయమన్నారు. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ.300 కోట్లు ఖర్చు పెట్టామన్నారని, ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగు పడిందా? అని ప్రశ్నించారు. 2014లో తొలిసారిగా టీడీపీ ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిన ఘనత దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉగ్రవాద దాడి పిరికి పంద చర్య

విశాలాంధ్ర - కురుపాం: జమ్మూ కాశ్మీర్ పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులకు పాల్పడిన ఘటన పిరికి పంద చర్యలని, సత్తా ఉంటే నేరుగా భారత సైన్యంతో పోరాడాలని కురుపాం ప్రెస్ క్లబ్ కార్యదర్శి నెల్లి శ్రీనివాస్ అన్నారు. ఉగ్రవాద దాడులకు నిరసనగా కురుపాం ప్రెస్ క్లబ్ తరపున కొవ్వొత్తులతో శాంతియుతంగా నిరసన ర్యాలీ రావాడ రోడ్డు జంక్షన్ నుంచి మెయిన్ రోడ్డు వరకు చేపట్టారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్డులో మృత్యువాత పడిన 26 మందికి మౌన ప్రదర్శనతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉగ్రవాద దాడులకు వ్యతి రేకంగా భారత దేశం లో అందరూ ఐక మత్యంగా ప్రపంచం గుర్తించేలా నిరస నలు వ్యక్తం చేయాలని కోరారు. అనతి కాలంలోనే భారత ఆర్మీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉగ్రవాదులకు సరైన సమాధానం చెపుతారని అన్నారు. పాకిస్థాన్ డౌన్ డౌన్, ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేశారు. రాష్ట్ర తెలుగు కార్యదర్శి కోలా రంజిత్ కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రమౌళి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు డిల్లేశ్వరరావు, వెంకటరావు శ్రీనివాస్, పృథ్వీ, శేషు, సంతోష్, వరప్రసాద్, సురేష్, అనీల్, స్వాతి, నాగరాజు, మణి, శబరీష్, మురళీకృష్ణ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి ఆవు మృతి

విశాలాంధ్ర - మక్కువ: మక్కువ మండలంలోని దొంగల రేవు చెరువులో ఆవు మృతి చెందింది. దాని వలన మక్కువ గ్రామంలో తాగునీరు కొళాయిలు కలుషితం అయిపోయాయి. అది తెలుసుకొని మక్కువ గ్రామ టీడీపీ యువ నాయకుడు దాసరి కేశవరావు ట్రాక్టర్ సహాయంతో ఆవుని నీటిలోనుంచి పక్కకు తీసి కప్పించారు. తరువాత తాగునీరు ట్యాంకులు క్లీనింగ్ చేయించారు. రేపటినుంచి యధావిధిగా మక్కువలో తాగునీరు కొళాయిలు సరఫరా అవుతాయని కేశవరావు చెప్పడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

రహదారులపై పశువుల సంచారం.....

వాహనదారులకు ప్రాణ సంకటం

విశాలాంధ్ర - చింతపల్లి: రహదారులపై సంచరించే పశువుల కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతానికి భిన్నంగా పశువుల శాలల్లో ఉండే పశువులు రహదారులపై సంచరిస్తున్నాయి. రహదారులపై సంచరించే శునకాలు నేడు ఇళ్లలో, పట్టుపరుపులపై రాజ భోగాన్ని అనుభవిస్తున్నాయి. పట్టణాలలో పచ్చిక దొరకక గోడ పత్రికలు, వృధాగా పడవేసే ఆకు కూరలు, కూరగాయలు తదితర వాటిని తింటూ పశువులు బజారున పడ్డ విషయం తెలిసిందే. నేడు అదే క్రమంలో మన్య ప్రాంతంలోనూ పశువుల యజమానులు వాటి సంరక్షణను గాలికి వదిలేయడంతో ఏజెన్సీ లోను పశు వులు ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా సంచరించే పరిస్థితి దాపురించింది. కనీసం సాయంత్రం పూట కూడా యజమానులు వాటి సంరక్షణ బాధ్యత స్వీకరించకపోవడంతో పశువులన్నీ రహదారుల పైన సంచరిస్తున్నాయి. అక్కడే సేదతీరు తున్నాయి. ఈ పరిస్థితి వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారు లపై పడుకుంటున్న పశువుల కారణంగా అనేక రహదారి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ పరిస్థితిని అరికట్టేందుకు ప్రభుత్వం, స్థానిక అధికారులు, పంచాయతీ పాలకవర్గం తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రాత్రివేళల్లో పశువులు రహదారులపై నిద్రించడం వాహనదారుల ప్రాణాలకే గాక వాటి ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతోంది. ప్రధాన రహదారు లపై పశువులను వదిలిపెట్టే యజమానులపై పశుసంవర్ధక శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు, పంచాయతీ పాలక వర్గం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, పశువులను విచ్చలవిడిగా రహదారులపై విడిచిపెడితే పశు యజమానులకు జరిమానాలు విధించాలని, ఒకటి రెండుసార్లు వారిని హెచ్చరించి మూడవసారి రహదారులపై సంచరించే ఆ పశువులను బందుల దొడ్లో పెట్టినట్లయితే పశువుల యజమానులలో మార్పు వస్తుందని వాహనదారులు, ప్రయాణికులు , ఈ ప్రాంతీయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా చోట్ల పశువుల కారణంగా పలు ప్రమాదాలు చోటు చేసుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. ప్రస్తుతం మన్య ప్రాంతంలో జాతీయ రహదారి విస్తరణ పనుల కారణంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయక పోవడంతో విస్తరించిన రహదారులలో వాహనదారులు అతివేగాన్ని ప్రదర్శించి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటువంటి ప్రమాదాలను నివారించాలంటే ముందుగా రహదారులపై పశువుల సంచారాలను, ఆ తరువాత వాహనదారుల పరిమితికి మించిన వేగాన్ని నియంత్రి ంచాలని ఈ ప్రాంతీయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నేడు (26న) ప్రపంచ పశు వుల వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పశువుల, మూగజీవాల ప్రేమికులు ఈ ఒక్క రోజు వాటి సంరక్షణపై దృష్టి పెట్టడమే కాకుండా ప్రతిరోజు వాటి ఆలనా పాలన చూస్తూ పశు పోషణను, వాటి ద్వారా పాడిపంటలను అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

గిరిజన అభ్యర్థులతోనే స్పెషల్ డీఎస్సీ భర్తీ చేయాలి

విశాలాంధ్ర - హుకుంపేట: రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న మెగా డీఎస్సీలో గిరిజన అభ్యర్థులతోనే ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డాక్టర్ తేడబారికి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరులతో ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదివాసి గిరిజన నిరుద్యోగుల కోసం స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. గిరిజన నిరుద్యోగులతో నియామకం చేపట్టాల్సిన ఉపాధ్యాయ పోస్టులను జనరల్ డీఎస్సీ ద్వారా నియామకం వలన గిరిజన నిరుద్యోగులు వంద శాతం పైబడి ఉపాధ్యాయ పోస్టులు కోల్పోయే అవకాశం ఉందని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి గతంలో మాదిరిగా సుప్రీం కోర్టు రద్దు చేసిన జీవో నెంబర్ 3కు బదులుగా అసెంబ్లీలో ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఆదివాసి ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టం ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 29 నుంచి పాడేరు ఐటీడీఏ ఎదురుగా ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని, గిరిజన నిరుద్యోగ యువత, ఉపాధ్యాయ ఉద్యోగ జేఏసీ, గిరిజన సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు మద్దతు పలకాలని ఆయన కోరారు.

నేటి నుండి వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - వై.రామవరం: వై.రామవరం శాఖా గ్రంథాలయంలో 28 నుండి జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి జే.సత్యవతి తెలిపారు. ఈ శిక్షణలో విద్యార్థిని విద్యార్థులకు కథలు చెప్పుట, రాయుట క్విజ్ పోటీలు, పేపర్ క్రాఫ్ట్, చిత్రలేఖనం, నృత్యం, జనరల్ నాలెడ్జ్లపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అలాగే నిరుద్యోగ యువతి యువకులకు డీఎస్సీ పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేడేను పండుగలా జరుపుకోవాలి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: కార్మిక దినోత్సవం అయిన మే డేను కార్మికులందరూ పండుగలా జరుపుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.రామరాజు పిలుపునిచ్చారు. రాజవొమ్మంగిలో ఆదివారం సిఐటియు నాయకురాలు కె.వెంకటలక్ష్మి అధ్యక్షతన సిఐటియు, ప్రజా సంఘాల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచకుండా పని భారం పెంచి యాప్లు తెచ్చి అనేక రకాలుగా మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారని తెలిపారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలవడం లేదని, మిడ్డే మీల్స్ వర్కర్ల పరిస్థితి మరీ అధ్వానంగా ఉందన్నారు. చాలీచాలని జీతాలతో సతమతమవుతున్న వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్ల పరిష్కారానికి మే 20న దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు ఐక్యంగా సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అంగన్వాడీ, ఆశా యూనియన్, తాపీమేస్త్రీ, ఎలక్ట్రికల్, కార్పెంటర్, వ్యవసాయ కూలీ, తదితర సంఘాల నాయకులు సిహెచ్ కుమారి, ఎస్.వీరబాబు, వి.భద్రం, ఏ.యోహాన్, పి.ప్రసాద్, ఏ.అమ్మిరాజు, పి.సూర్యకుమారి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

లోతుగెడ్డ పీహెచ్సీలో టీకాల కార్యక్రమం సంతృప్తికరం

డీఎంహెచ్ఓ డాక్టర్ జమాల్ బాషా

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో టీకాల కార్యక్రమం సంతృప్తికరంగా ఉందని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా అన్నారు. చింతపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఆయన ముందుగా లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్సీలో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించిన ఆయన రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం పి.హెచ్.సి పరిధిలోని కొత్తపాకలులో నిర్వహించిన టీకాల కార్యక్రమంను పరిశీలించి గర్భిణులకు, బాలింతలకు వైద్యులు, వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఎల్.శివ ప్రసాద్, సిహెచ్ఓ బాలయ్య, పి.హెచ్.సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పత్రాల దగ్ధం

విశాలాంధ్ర - జి.మాడుగుల: ప్రత్యేక డీఎస్సీ గిరిజనుల హక్కు అని ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ మండల కన్వీనర్ యం.నారాయణరాజు అన్నారు. ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ మండల కన్వీనర్ మత్స్యరాస నారాయణరాజు మాట్లాడుతూ ఇటీవల మెగా డీఎస్సీ ప్రకటించిన నోటిఫికేషన్లో గిరిజన ప్రాంత అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతంలో వేలాదిమంది ఉపాధ్యాయ పోస్టులకు తల్లిదండ్రులు కష్టార్జితంతో బీఈడీ చదివించారని, నేడు మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు గిరిజన ప్రాంత పోస్టులు చూశాక అయోమయానికి గురయ్యారన్నారు. అల్లూరు జిల్లా కేంద్రంగా 501 పోస్టులు ఉండగా అందులో స్థానిక గిరిజన అభ్యర్థులకు 30 పోస్టులు రావడం చాలా బాధాకరమన్నారు. ఇందులో కూడా ప్రమోషన్లు కొన్ని పోస్టులు కేటాయిస్తే 12 పోస్టులు వచ్చే అవకాశం ఉందని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. 95% గిరిజన ప్రజలు నివసిస్తున్న షెడ్యూల్ ప్రాంతంలో ఇటువంటి నోటిఫికేషన్ చూసి తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారన్నారు. ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ ఏప్రిల్ 30వ తేదీలోగా ప్రకటించాలన్నారు. ఏజెన్సీలో పోస్టులను మెగా డీఎస్సీలో మినహాయించాలని తెలిపారు. ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వకపోతే మన్యం బందుకు సిద్ధమవుతామని తెలియజేశారు. ఈనెల 30వ తేదీన పాడేరు ఐటీడీఏ ముట్టడికి ఆదివాసి ప్రజానీకం సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ మండల అధ్యక్షులు లకే రామకృష్ణ, మాతే వెంకటరమణ, (సూపర్ సర్పంచ్) ఎంపిటిసి కూడా చిన్నారావు, మసడి గంగరాజు, వంతల వెంకటరమణ, సిగ్గే కొండలరావు, కురుడే కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: ఆదివాసి ప్రాంతంలో తక్షణమే స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జీవో కాపీలను పాడేరు ఐటీడీఏ రేకుల కోలనీ పిఎంఆర్సి వద్ద దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అరకులో ఇచ్చిన ఎన్నికల హామీ తక్షణమే నిలబెట్టుకోవాలని, ఆదివాసి ప్రాంతంలో 100కు 100 శాతం ఉద్యోగాలు ఆదివాసులకే ఇచ్చేలా ఆర్డినెన్స్ తీసుకు రావాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 30వ తేదీలోగా ఆదివాసులకు స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయకపోతే మే 2వ తేదీ నుంచి నిరవధిక బంద్ చేపడతామని హెచ్చరిచారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ నాయకులు కూడ రాధాకృష్ణ, వంతాల నాగేశ్వరరావు, భాను, వి.ప్రతాప్, జె.కుమారస్వామి, సిహెచ్ మహేష్, పి.చిరంజీవి, డి.మోహన్, పిట్ట నరేష్, ఆర్ ప్రశాంత్ కుమార్, మత్స్యలింగం ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ సలహాదారులు నాయకులు నూకరాజు, సలీం, చిరంజీవి, శంకర్, రంజిత్ కుమార్, శ్యాంసుందర్, బాలకృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన జీవో నెంబర్ 3ను అమలు చేసి వంద శాతం ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ మండలంలోని గూడ గ్రామంలో ఆదివారం డీఎస్సీ నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకుడు కొండకించంగి కోటిబాబు మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ శాఖ ఉద్యోగాల్లో వంద శాతం గిరిజన అభ్యర్థులతోనే నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిరిజన నిరుద్యోగ అభ్యర్థులతో ఏజెన్సీ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల పీసా కమిటీ ఉపాధ్యక్షులు సాగోరి అప్పలకొండ, పాడి భరత్ కుమార్, లకెయిపుటు పెసా కమిటీ ఉపాధ్యక్షుడు కంబిడి అశోక్ కుమార్, గూడ గ్రామ నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజీ : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
సోమవారం 28, ఏప్రిల్ 2025

అంగన్వాడీ కేంద్రాల సందర్శన

విశాలాంధ్ర - బలిజిపేట: సుపోషిత పంచాయితీలో పలగర 2 4 అంగనవాడి కేంద్రాలను నాగాలాండ్ బృందం సందర్శించింది. అంగనవాడి కేంద్రంలో పరిసరాలు, టాయిలెట్, డ్రింకింగ్ వాటర్ అంగన్వాడి కేంద్రం ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన్నలు చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సులేఖ, సూపర్‌వైజర్ బి.పద్మ, పూర్ణిమ, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు కొత్తగా 1,521 జీవిత భాగస్వామి పింఛన్లు మంజూరు

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో కొత్తగా 1,521 మంది వితంతువులకు జీవిత భాగస్వామి పింఛన్లు (స్పౌజ్ పింఛన్లు) మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. 2023 డిసెంబర్ 1నుంచి 2024 అక్టోబర్ 31మధ్య కాలంలో వితంతువులైన వారికి జీవిత భాగస్వామి పింఛన్లను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈమేరకు ప్రభుత్వం జీ.ఓను విడుదల చేసిందని ఆదివారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జిల్లా అధికారులకు తెలిపారు. మంజూరైన కొత్త పింఛన్లను రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా మే 1న ఉదయం పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పేదల సేవలోభాగంగా జిల్లాలో 1,39,752 మందికి రూ.59.72 కోట్లు ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. వీటికి అదనంగా 1,521 మంది వితంతువులకు జీవిత భాగస్వామి పింఛన్లు (స్పౌజ్ పింఛన్లు) పంపిణీ చేయాల్సి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. కావున మొత్తం పింఛన్లకు సరిపడా నిధులను ముందుగానే సిద్ధం చేసుకొని, మే 1న ఉదయం 10గం.ల్లోగా శతశాతం పింఛన్లు పంపిణీ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మండలాల వారీగా మంజూరైన కొత్త పింఛన్ల వివరాలను వెల్లడించారు. బలిజిపేట మండలంలో 69 మందికి, భామినిలో 86, గరుగుబిల్లిలో 77, గుమ్మలక్ష్మీపురం 63, కొమరాడలో 66, జియ్యమ్మవలసలో 122, కురుపాంలో 51, మక్కువలో 131, పాచిపెంటలో 88, పాలకొండలో 77, పాలకొండ(అర్బన్)లో 47, పార్వతీపురం 126, పార్వతీపురం (అర్బన్)లో 60, సాలూరులో 75, సాలూరు (అర్బన్)లో 70, సీతంపేటలో 69, సీతానగరంలో 117, వీరఘట్టంలో 127 వెరశి మొత్తం 1,521 కొత్త పింఛన్లు మంజూరైనట్లు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసిత గ్రామాలలో ఆర్ అండ్ ఆర్ గ్రామసభలు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని చింతరేగుపల్లి, రాజుపేట కాలనీ గ్రామాలలో అర్ అండ్ ఆర్ గ్రామ సభలు ఈనెల 29వ తేదీన నిర్వహించనున్నారు. 29వ తేదీ ఉదయం 11 గంటల నుండి సభలు జరుగుతాయని పీఓ తెలిపారు. ఈ గ్రామ సభలో చింతరేగు పల్లి, రాజుపేట కాలనీ ప్రజలు అందరూ పాల్గొనాలని ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఇదే గ్రామసభలో దరఖాస్తులు సమర్పించవచ్చు అని తెలిపారు.

నవధాన్యాలు సాగు - నేలతల్లి బాగు

విశాలాంధ్ర - పార్వతీపురం: మండలంలోని లచ్చిరాజుపేట గ్రామంలో పార్వతీపురం డివిజన్ వ్యవసాయఅధికారి, ఏడిఏ వెంకటరావు ఆద్వర్యంలో రైతులకు నవధాన్య కిట్లు పంపిణీ చేయటం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేయటం వలన భూమిఆరోగ్యం, మన ఆరోగ్యం, బావితరాలు మనుగడ సాగాలి అంటే ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత వివరించారు. రీజనల్ టెక్నికల్ లీడ్ ఆఫీసర్ జి.హేమ సుందర్ మాట్లాడుతూ భూమిని నిరంతరం ఏదో ఒక పంటతో కప్పి ఉంచాలని,దీని వలన భూమి తేమగా వుండి నీటి సామర్థ్యం కలిగి ఉంటుందన్నారు.వాన పాములు అభివృద్ధి చెందుతాయని, దిగుబడులు అధికంగా వస్తాయని చెప్పటం జరిగింది. వరిపంట 45రోజులు ముందు 30 రకాలు నవధాన్యాలు వేసుకుని అందులో ఆకుకూరలు బెండ, ముల్లంగి పంటలు తీసుకుని మిగిన పంటలు పశువులకు మేతగా ఉపయోగించుకుని మిగిలనవి భూమిలో కలియదున్నాలన్నారు. దీని వలన భూమికి ,మొక్కలకు అన్నిరకాల పోషకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ శ్రీను వాసరావు, జి.అన్నపూర్ణ, శారద, ఎంటి శ్రీరామ్, బందలుప్పి యూనిట్ ఇన్‌చార్జి కర్రి సౌజన్య, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దివంగత రమ్య శ్రీ కుటుంబానికి అండగా వైద్య ఆరోగ్యశాఖ

డీఎంహెచ్ఓ డాక్టర్ జమాల్ బాషా

విశాలాంధ్ర - చింతపల్లి: ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వైద్య ఉద్యోగిని గసాడి రమ్యశ్రీ కుటుంబానికి వైద్య ఆరోగ్యశాఖ అండగా ఉంటుందని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా అన్నారు. చింతపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఆయన స్వర్గీయ రమ్యశ్రీ ఇంటికి వెళ్లి రమ్యశ్రీ తల్లిని, తమ్ముడును, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలను సమయానికి అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రమ్యశ్రీ మృతి తీరని లోటన్నారు. ఆ కుటుంబానికి వైద్య ఆరోగ్య శాఖ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, పి.హెచ్.సి లోని సహా ఉద్యోగులు కలిసి సేకరించిన తాత్కాలిక ఆర్థిక సహాయాన్ని దివంగత గసాడి రమ్యశ్రీ తల్లి, తమ్ముడికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఎల్.శివ ప్రసాద్, సిహెచ్ఓ కూడా బాలయ్య, జి.సింహాద్రి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

విశాలాంధ్ర - చింతపల్లి: గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వైకాపా అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజా రాణి పాడేరు మాజీ శాసన సభ్యురాలు, వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. గంధమావాస్య ను పురస్కరించుకుని చింతపల్లిలో గడచిన నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న చింతపల్లి గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి జాతర ముగింపు రోజైన ఆదివారం ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులతో పాటు ఉద్యోగులు, అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మ తనుజా రాణి, పాడేరు మాజీ శాసనసభ్యురాలు, వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, తెదేపా టూరిజం శాఖ డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు దంపతులు, చింతపల్లి, జీ కే వీధి, కొయ్యూరు ఎంపీపీ లు కోరాబు అనూష దేవి, బోయిన కుమారి, బడుగు రమేష్, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య లతో స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, వేల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించ డంతోపాటు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు సంబంధించి ఉత్సవ కమిటీకి విరాళం అందించారు. ఈ క్రమంలో ఉత్సవ కమిటీ, అరకు పార్లమెంట్ సభ్యురాలు తనుజా రాణి, ఎస్ టి సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కోయ్యూరు ఎంపీపీ రమేష్ లతోపాటు, చింతపల్లి ఎంపిపి అనూష దేవి తల్లిదండ్రులైన తాజంగి మాజీ ఎంపిటిసి సభ్యుడు కోరాబు అంగద రావు దంపతులను దుస్సాలులతో ఘనంగా సత్కరించి ముత్యాలమ్మ అమ్మవారి చిత్రపటాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దురియా హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు, వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు, చింతపల్లి మాజీ ఉపసర్పంచ్ గంజారి రమణ, పైల శ్రీనివాస్, సిహెచ్ రాఘవ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

1361 రోజులు పూర్తిచేసుకున్న అమ్మ అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆవరణలో రోగులకు, రోగుల బంధువులైన పేదలకు పట్టెడన్నంపెట్టేందుకు శ్రీకారం చుట్టిన జిల్లెల్లమూడి అమ్మ సేవాసమితి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి బుధవారంతో 1361 రోజులు పూర్తిచేసుకున్నామని సంస్థఅధ్యక్షులు గంటేడ సోమేశ్వరరావు, కార్యదర్శి గంటేడ చిన్నమునాయుడులు తెలిపారు. విశ్వజనని జిల్లెల్లమూడి అమ్మ దివ్యఆశీస్సులతో, దివ్య సంకల్పంతోపాటు, గురువు విశాల రామచంద్రరావు ప్రేమాను రాగాలతో, జిల్లెల్లమూడి అమ్మ సన్నిధిలో చదువుకొని, పదవీ విరమణ చేసిన పూర్వ విద్యార్థులైన అమ్మబిడ్డలు, దాతల సహాయ సహకారాలతో నిర్విఘ్నముగా నిరాటకముగా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఒక్కరోజు కూడా ఆగకుండా కార్యక్రమాన్ని సభ్యులమంతా కలిసికట్టుగా నిర్వహిస్తున్నామన్నారు. దీంతోపాటు పలు సేవా కార్యక్రమాలను కూడా తమ సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల తమసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నసంతర్పణ కార్యక్రమాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ ఉత్తమ ఎన్జీవో సంస్థగా కూడా గణతంత్ర దినోత్సవం నాడు సభ్యులందరికీ ప్రశంసాపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. నీకున్నది తృప్తిగా తిని ఇతరులకు ఆదరంగా పెట్టుకో అన్న అమ్మ ఆశయాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పదిమంది పేదలకు అమ్మ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పేరట కార్యక్రమాన్ని నిర్వహించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మ దివ్య ఆశీస్సులతో కార్యక్రమాన్ని నిరాటకముగా నిర్వహించేందుకు నిరంతరము కృషి చేస్తున్నట్లు తెలిపారు. అమ్మ అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బడే శ్రీరాములు, బల్ల అడవినాయుడు, శ్రీరామ్మూర్తి నాయుడు, దాలి నాయుడు, శీలంకి త్రినాధ రావు, పి.చిన్నమునాయుడు, జి.అప్పలరాజు, ఏ.సర్వేశ్వరరావు, బి.సత్యనారాయణ, డి.గణపతిరావు, బి.గౌరినాయుడు, పైడిరాజు, జగన్నాథం నాయుడు, త్రినాధరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అమ్మ సేవా సమితి నిర్వహిస్తున్న అమ్మ అన్నప్రసాద కార్యక్రమానికి దాతలు కూడా విరాళాలు అందజేసి కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగేలా చూడాలని కోరారు.

స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఎంపీడీవో శ్రీనివాసరావు

విశాలాంధ్ర - చింతపల్లి: జిల్లా షెడ్యూల్ కులముల సేవా సహకార సంస్థ అందిస్తున్న రుణాన్ని షెడ్యూల్ కులముల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-26 వార్షిక ఏడాదికి సంబంధించి జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంస్థ తరపున షెడ్యూల్ కులముల యువత నుంచి స్వయం ఉపాధి పథకాల నిమిత్తమై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. మండలానికి సంబంధించి 2 యూనిట్లకు గాను 8.50 లక్షల రూపాయలు విలువ గల 32 రకాల వివిధ స్వయం ఉపాధి పథకములు అమలు చేయుటకు ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ AP-OBMMS online(https://apobmms.apcfss.in) వెబ్ సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకొనుటకు చివరి తేది మే 10 వరకు అవకాశం ఉందన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 21 నుండి 50 ఏళ్ల లోపు వారై ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు విధిగా ఆధార్, పాన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు , కుల ధృవీకరణ పత్రములు కలిగి ఉండాలన్నారు. ట్రాన్స్ పోర్టు సెక్టార్ కి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అన్నారు. చింతపల్లి మండలంనకు సంబంధించి 2 యూనిట్లకు గాను 8.50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగినదని అందులో 3.40 లక్షల రూపాయలు సబ్సిడి గాను , బ్యాంకు లోన్ 4.68లక్షల రూపాయలు గాను , లబ్దిదారుల వాటా 0.43 లక్షల రూపాయలు గాను నిర్దేశించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

అనుమానాస్పదంగా గిరిజనుడు మృతి

విశాలాంధ్ర - పాచిపెంట: మండలంలో మారుమూల ఏజెన్సీ గిరిజన గ్రామమైన తంగలాం పంచాయితీ పరిధిలోగల పూల గూడ గ్రామానికి చెందిన పోయి అప్పలస్వామి (55) అనుమానాస్పదంగా మృతి చెందినట్లు పాచిపెంట ఎస్సై వెంకట్ సురేష ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం మృతుడు అప్పలస్వామి ఈనెల 25వ తేదీన తంగ్లామ్ గ్రామానికి ఒక వివాహ కార్యక్రమానికి హాజరయ్యారని ఆ కార్యక్రమంలో ఆ పక్క గ్రామమైన పనసలపాడుకు చెందిన పోయి రాజుకు అప్పలస్వామికి గొడవ జరుగుతుండగా గ్రామస్తులు ఇద్దర్నీ విడిపించగా గొడవ సర్దుమణిగింది. వివాహం అనంతరం ఇంటికి రాత్రి బయలుదేరినట్లు తెలిసింది. రాత్రి ఇంటికి రాకపోవడంతో ఉదయాన్నే తంగలము గ్రామానికి వెళు తుండగా తంగలాము పూల గూడ మధ్యలో తన భర్త శవమై కనిపించినట్లు పోలీసులకు ఈనెల 26న భార్య పోయి అప్పలమ్మ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఆ మేరకు సంఘటన స్థలాన్ని చేరుకొని శివ పంచనామా జరిపి పీఎం కొరకు సాలూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అనుమానాస్పదంగా మృతి చెందినట్లు కేసు నమోదు చేసి ఆదివారంశవ పరీక్షలు నిర్వహించమని తెలిపారు.

గిరిజన చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గిరిజన భవనంలో అల్ ఇండైయా షెడ్యూల్ ట్రైబల్ అసోషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ శాఖ అల్ ఇండియన్ షెడ్యూల్ ట్రైబల్ అసోసియేషన్ నిమ్మక సింహాచలం అధ్యక్షతన ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలా ఎగ్జిక్యూటివ్ సమావేశం జరిగింది. తమిళనాడు,కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుండి నాయకులు పాల్గొన్నారు. సంఘ నాయకులు నిమ్మక సింహాచలం మాట్లాడుతూ రాష్ట్రంలోనూ దేశంలోను గిరిజన ప్రాంతాలు రోజురోజుకి ఆక్రమణకు గురవుతున్నాయని అలాగే గిరిజన చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల అమలులో గిరిజన సంఘాలకు భాగస్వామ్యం కలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు సీదారపు రాజు, మువ్వల పుష్పరావు, బురిడీ డేవిడ్, సత్యనారాయణ, రాజున్న పాలమూర్తి సెంట్రల్ కమిటీ సభ్యులు గిరిదర్రావు, జిల్లా మండల్ పంచాయతీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లాకార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర - పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు ఆదివారం పార్వతీపురం జిల్లా కేంద్రంలో ఉన్న ఎన్జీవో భవన్లో జరిగింది. పూర్తిస్థాయి జిల్లా కమిటీ ఏర్పాటుతో పాటు పార్వతీపురం కురుపాం పాలకొండ సాలూరు నియోజకవర్గ కార్యవర్గాల ఏర్పాటుకు కమిటీ తీర్మానిడం అయినది. అంతవరకు అడ్ హాక్ కమిటీ అధ్యక్షుడిగా డి.ఎస్.ఆర్ పట్నాయక్ (ఆంధ్రజ్యోతి), కార్యదర్శిగా కేవీ నారాయణరావు నాగు (ప్రజాశక్తి), ఉపాధ్యక్షుడిగా తలె నవీన్ (సాక్షి), కోశాధికారిగా అంటిపేట సోమశేఖర్ టీవీ5, సంయుక్త కార్యదర్శిగా సాలాపు ప్రసాద్ తో పాటు పదిమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. రాబోయే రోజులలో రాష్ట్ర కమిటీ సభ్యులతో కలసి నియోజకవర్గాలలో పర్యటించి కమిటీల ఏర్పాటుతో పాటు సంఘాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కార్యవర్గ సభ్యులు తెలియజేశారు.

వనవాసి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోండి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండల కేంద్రం రేఖ పల్లి గ్రామంలో ఆంధ్రా వనవాసి కళ్యాణ్ ఆశ్రమం వారిచే స్థానిక కోట మైసమ్మ తల్లి ఆలయం వద్ద డాక్టర్ డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ ప్రసాద్ సమక్షంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని స్థానిక మండల నాయకులు మాది రెడ్డి సత్తి బాబు ప్రారంభించారు. ప్రతినెల 26వ తేదీ నుండి హెల్త్ క్యాంపులు నిర్వహింపబడతాయని ఈ క్యాంపులో ఉచిత మందులు పంపిణీ చేస్తామని డాక్టర్ డి శ్రీనివాసరావు తెలిపారు. పక్షవాతం గుండెపోటు షుగర్ బీపీ మందులు ప్రతి నెల ఉచితం గా అందిస్తామని.. ఎవరికైనా ఆపరేషన్ చేయాలి అని డాక్టర్స్ నిర్ణయం చేస్తే మా సొంత ఖర్చులతో వారిని విశాఖపట్నం తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేసి వారికి మందులు కూడా ఉచితంగా ఇస్తామని అక్కడ రోగి తో పాటు ఒక మనిషి తోడుగా వస్తే వారికి అక్కడ ఉచిత వసతి భోజనం ఏర్పాటు చేస్తామని అయన తెలిపారు. ప్రతి నెల ఈ డివిజన్ వ్యాప్తంగా మా సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందని మండల కోఆర్డినేటర్ ఐ వి వి ప్రసాద్ ను సంప్రదించవలసినదిగా ఆయన తెలిపారు. ఎవరైనా యువతీ యువకులు స్వచ్ఛందంగా ఈ సంస్థలో సేవ చేయాలని అనుకుంటే వారిని మా సంస్థ తరపున గ్రామానికి ఒక కార్యకర్తలని నియమిస్తామని డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు వారికి ఒక నెల శిక్షణ ఇచ్చి గ్రామంలో ప్రజలకు ఉచిత మందులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని తలపెట్టామని కనుక స్థానిక యువకులు ఎవరైనా సరే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు అని వీరితోపాటు మండల కో మండల సూపర్వైజర్ ని కూడా నియమిస్తామని వారికి నెలకు 3000 రూపాయలు కూడా చెల్లిస్తామని టి.ఎ.డి. ఎ. లు కూడా ఇస్తామని సేవా దృక్పథంతో ఎవరైనా సరే ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని ఆయన కోరారు. వివరాలకు రేఖ పల్లి లోని ఐ వి వి ప్రసాద్ ను సంప్రదించవలసినదిగా వారు కోరారు. సోమవారం వి. ఆర్. పురం మండల కేంద్రం లోని రామాలయం వద్ద ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు వినియోగించు కోవాలని మండల కోఆర్డినేట్ ప్రసాద్ కోరారు. అలాగే ఉగ్ర దాడులను ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగుల రాజారావు, నాగేశ్వరరావు, కామేశ్వరి, దుర్గారావు, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవోదయ సీట్ల సాధనలో కృషి విద్యానికేతన్ ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని మారుమూల గ్రామీణ ప్రాంతంలో 24 ఏళ్ల క్రితం బగ్గందొరవలస, బి.గెడ్డలుప్పి కూడలి వద్ద కృషి విద్యానికేతన్ స్థాపించి ఒకటవ తరగతి నుండి 7వ తరగతి వరకు ప్రభుత్వ గుర్తింపుతో నడిపిస్తూ అనేకమంది విద్యార్థినీ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు కరస్పాండెంట్ మూడడ్ల శ్రీనివాసరావు తెలిపారు. తమ పాఠశాలలో ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థుల బాగోగులు గూర్చి ఆలోచిస్తూ వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ రెసిడెన్షియల్ పాఠశాలల పోటీ పరీక్షలకు సిద్ధముగా తయారు చేస్తున్నట్లు తెలిపారు. నవోదయ లో సీట్ల సాధనలో తమ సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇంతవరకు 20 మంది విద్యార్థులను ప్రవేశాలు కల్పించడంలో తమసంస్థ సాధించిన లక్ష్యమన్నారు. శనివారంనాడు తమ స్కూల్లో చదివిన జాగాన గణేష్ అనే విద్యార్థిని 20వ నవోదయ స్కూల్ విద్యార్థిగా జాయిన్ చేశామని తెలిపారు. అనేక పోటీపరీక్షలలో తమ సంస్థ విద్యార్థులు ప్రతిభసాధిస్తున్నారని తెలిపారు. తమవిద్యాసంస్థలో చదివిన అనేకమంది పూర్వవిద్యార్థులు ఉన్నతరంగాల్లో స్థిరపడినట్లు తెలిపారు. నాణ్యమైన విద్యకు, క్రమశిక్షణకు, ఆహ్లాదకరమైన వాతావర ణానికి మారుపేరైన కృషి విద్యానికేతన్‌లో అడ్మిషన్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఉన్నతమైన విద్యార్థులుగా తీర్చిదిద్దడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు తమ సంస్థ అభివృద్ధికి అందజేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. నేటి పోటీ ప్రపంచానికి దీటుగా విద్యార్థులను తయారు చేయడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

పహల్గాం దాడిలో మృతులకు నివాళులు

విశాలాంధ్ర - పార్వతీపురం: జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాంవద్ద ఉగ్రవాదులు జరిపినదాడిలో మృతులకు నివాళులు అర్పిస్తున్నట్లు జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి సంస్థ అధ్యక్షులు గంటేడ సోమేశ్వరరావు, కార్యదర్శి గంటేడ చిన్నమునాయుడులు తెలిపారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున యాత్రికులు రావడంతో ఉగ్రవాదులు చేసిన దాడిని యావత్ భారతదేశం ఖండిస్తుందన్నారు. దీనిని పిరికి పందగా వర్ణించారు. దాడిచేసిన వారిని పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ సేవా సమితి సభ్యులు బడే శ్రీరాములు, బల్ల అడవినాయుడు, శ్రీరామ్మూర్తి నాయుడు, దాలినాయుడు, శీలంకి త్రినాధరావు, పి.చిన్నమునాయుడు, జి.అప్పలరాజు, ఏ.సర్వేశ్వరరావు, బి.సత్యనారాయణ, డి.గణపతిరావు, బి.గౌరినాయుడు, పైడిరాజు, జగన్నాథం నాయుడు, త్రినాధరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అమ్మ సేవా సమితి నిర్వహిస్తున్న అన్నసంతర్పణ కార్యక్రమానికి దాతలు కూడా విరాళాలు అందజేసి కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగేలా చూడాలని కోరారు.

ఘనంగా గందామావాస్య

విశాలాంధ్ర - చింతపల్లి: గందమావాస్యను పురస్కరించుకుని మన్యం ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏటా గంధమావాస్య సందర్భంగా స్థానిక గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ను నిర్వహించడం జరుగుతుంది. ఈ ఏడాది ఈనెల 24 నుండి 27 వరకు నాలుగు రోజులపాటు ముత్యాలమ్మ జాతరను నిర్వహించ తలపెట్టిన విషయం పాఠకులకు తెలిసిందే. ఇందులో భాగంగా నాల్గవ రోజైన ఆదివారం గందామావాస్య కావడంతో గ్రామంలోని భక్తులే గాక, మన్యం నలుమూలలు, మైదాన ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముత్యాలమ్మ అమ్మవారికి తమ తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ క్రమంలో స్థానిక నెయ్యిల వీధి లోని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, శారెలతో పాటు జీవాలను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ దేవతగా స్థానిక సుర్ల వంశీయుల గృహంలో కొలువుదీరిన ముత్యాలమ్మ అమ్మవారు కోరికలు తీర్చే కొంగు బంగారంగా ఈ ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవంగా పూజలు అందుకుంటున్న విషయం విధితమే. మొక్కులు తీర్చుకునేందుకు గ్రామంలోని పలు వీధులకు చెందిన భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు మేళ తాళాలు, భాజా భజంత్రీల నడుమ స్థానిక ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్దకు ఊరేగింపుగా వస్తుండడంతో పురవీధులే గాక, ప్రధాన రహదారులు సైతం మొక్కులు తీర్చుకునే భక్తులతో కిటకిటలాడాయి. అదే క్రమంలో ఆలయం వద్ద భక్త జనంతో కిక్కిరిసింది.

ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - వీరఘట్టం: జమ్మూ- కాశ్మీర్ పహల్గాంలో భారతీయుల పర్యటకులపై ఉగ్రవాదుల దాడి కారణంగా భారతీయులు మృతి చెందడంతో నిరసనగా ఆదివారం మండల కేంద్రంలోని పట్టణ ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఉగ్రవాదుల అంతం కావాలి, ఉగ్రవాదులు డౌన్ డౌన్, అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పైడిరాజు, భోగి మాణిక్య చంద్రశేఖర్, జాలు మూరు అమర్నాథ్, సంబాన శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.